నేటి దినపత్రిక
# సూర్య
మంగళవారం
2 జనవరి
2024
పేజీలు 8
పల్నాడు జిల్లా

- సమ్మోహన ప్రసంగాలతో ఆకట్టుకునే వైనం
- జిల్లాల వారీగా సీఎం పర్యటనలు
- సంక్షేమం.. అభివృద్ధిపైనే ప్రధాన ఫోకస్
- 10 తేదీలోపు 175 అభ్యర్థుల ప్రకటన..?
- సంక్రాంతి తరువాత కొత్త పథకాలు పెట్టే యోచన
- వెంటనే ప్రచార రంగానికి శ్రీకారం
- ప్రచార సామాగ్రిని సిద్ధం చేయాలని ఆదేశం

## వైసీపీ సరికొత్త ప్రణాళిక..

# ఇక దంచుడే.. దంచుడు..!!



నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా

అభ్యర్థులు ప్రకటనకు ముందే వైసిపి వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. ప్రత్యర్థి మొదలు పెట్టకముందు ఒక అడుగు ముందుకు వేయాలన్న లక్ష్యంగా అడుగులంతు వేస్తోంది.ఆ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పార్టీ అధిష్టానం పెద్దలను నిద్రపోనివ్వకుండా చేస్తున్నారు. ఒక అభ్యర్థుల ఒడపోత కార్యక్రమం చేపడుతూనే మరో వైపు అలక పాన్పు నెక్కిన నేతలను సముదాయించే పనిలో ఒక టీంను ఏర్పాటే చేసినట్లు సమాచారం అందుతోంది. గత 15 రోజులుగా సాగుతోన్న అభ్యర్థుల ఒడపోత కార్యక్రమంలో కొన్ని మార్పులు చేస్తున్న అధినేత జగన్ అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నారు. అయితే ముఖ్యమంత్రి చేస్తున్న అభ్యర్థులు మార్పుల విషయంలో 90 శాతం మంది సిటింగులు సానుకూలంగా ఉంటే 10 శాతం మాత్రమే అలక పాన్పు ఎక్కారు. వారిని ఎందుకు మార్చాల్సి వచ్చిందో సమగ్రంగా తెలియజేస్తున్న ముఖ్యమంత్రి జగన్ భౌవిష్యత్తులో మీకు అవకాశం కల్పిస్తామని భరోసా ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలాఉండగా, ఎన్నికలు వందరోజుల్లో జరుగతాయని ప్రచారం జరుగతోన్న క్రమంలో ఇప్పటి నుంచే నిర్వహించాల్సిన కార్యక్రమాలను ముందుగానే వివరిస్తున్నారు. జనవరి 10 వతేదీ లోగా అన్నీ అసెంబ్లీ నియోజకవర్గాలకు అభ్యర్థులును ఖరారు చేయాలన్న భావనతో ముఖ్యమంత్రి జగన్ కృత నిశ్చయంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఈలోగా అన్నీ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

**సమ్మోహన ప్రసంగాలతో ప్రజలను ఆకట్టుకునే వైనం :**

గత 4ఏళ్ళ 7 మాసాల పాలనలో చేపట్టిన అనేక పథకాల గురించి ఇప్పటికే గడపగడప కార్యక్రమాల ద్వార ఎమ్మెల్యేల ద్వార తెలియజేసిన నేపధ్యంలో వాటినే మరలా ఆకట్టుకునే ప్రంగాలు చేసే టీంను ఏర్పాటు చేయనున్నట్లుగా సమాచారం అందుతోంది. కొన్ని పథకాలను సోషల్ మీడియా ద్వఆర జనాల్లో కి విస్తృతంగా తీసుకెళ్ళాని భావిస్తున్న నేపథ్యంలో అనర్గలంగా, ఆకట్టుకునే నైపుణ్యంతో ప్రంగించే వారితో చెప్పించాలని కూడా భావిస్తున్నారు. ఇలాంటి వారిని ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేసుకోవాలని అధిష్టానం సూచించినట్లుగా సమాచారం.

**జిల్లాల వారీగా సభలు:**

జిల్లాలో సభలు సమావేశాలు నిర్వహించాలని భావిస్తున్నట్లు తెలుసోంది. సభలకు భారీ జనసమీకరణలు చేయాలని కూడా నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఎక్కడ కూడా సభలు ఫెయిల్ కాకుండా చూసుకునే భాద్యత

మిగతా 3వ పేజీలో











## ఆనందోత్సాహాలతో..

# నూతన సంవత్సర వేడుకలు



నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా

నూతన సంవత్సర వేడుకలను జిల్లా ప్రజలు ఆనందోత్సవాలతో జరుపుకున్నారు.కొత్త సంవత్సర వేడుకల ఒక ప్రణాళిక బద్దంగా చేసుకోవాలని భావించిన అనేక మంది ఎక్కడా ఘర్షణ పూరిత వాతావరణం లేకుండా సంతోషంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే వ్యాపార సంస్థలలో పూలమాలలతో అలంక రించుకోవడమేకాకుండా, విద్యుత్తు బల్బలతో దే దీప్య మానంగా కనిపించే విధంగా షాపులను, రెస్టారెంటలను తీర్చి దిద్దారు. ఇదిలావుండగా, నూతన సంవత్సర వేడుకల పేరుతో రహాదారుల బైకులు తిప్పడం, అర్ధ రాత్రి వరకు రహదాల వెంట ఉండటం. మద్యం సేవించి ఇతరులను ఇబ్బంది పెట్టడం లాంటి చర్యలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్సీ రవిఒ శంకరరెడ్డి హెచ్చరించారు. దీనికి అనుగుణంగా జిల్లాలోని అన్నీ సర్కిల్స్‌లో ఉన్న హెడ్ స్థానికంగా ప్రకటనలు ఇవ్వడంతోపాటుగా, సామాజిక మాధ్యమాల్లో వచ్చే విధంగా చూడాలని ఆదేశించారు.దీంతో ఎక్కడా అవాంచనీయ సంఘటనలు జరగక పోవడంతో పోలీసులు చర్యలు సత్పలితాలను ఇచ్చాయి. ఇదిలావుండగా, సూతన సంవత్సర వేడుకలను రాజకీయ నేతలు సైతం ఆనందంగా జరుగపుకున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రధాన పార్టీలైన వైసిపి, టిడిపి, జనసేన బిజేపి, కాంగ్రెస్ నేతలను కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఎన్నఇకల ఏడాది కావడంతో ప్రతి ఒక్కరు మంత్రులు, ఎంపి ,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లనే కాకుండా అధికార పార్టీకి చెందిన అనేక మంది నేతలను పార్టీ కార్యకర్తలు, ద్వితీయశ్రేణి నేతలు శుభ3వఆకాంక్షలు తెలిపారు. అధికార పార్టీకి మంత్రి అంబటి రాంబాబుకు శుభాకాంక్షలు తెలపడమేకాకుండా జిల్లాలోపి ఎమ్మెల్యేలు, ఎంపిలకు ప్రతి ఒక్కరు శుభాకాంక్షలు తెలిపారు. ంగా పల్నాడు ప్రాంతకు చెందిన ఎంపి కృష్ణదేవరాయలుకు పార్టీముంట్ పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాలకు చెందిన నేతలు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా వైసిపి ఎమ్మెల్యే లు కాసు మహేష్ రెడ్డి, బొల్లా భ్రహ్మనాయుడు, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నంబూరి శంకరారావులు ఎమ్మెల్సీలు జంగా కృష్ణమూర్తి, మర్రి రాజశేఖర్ లకు వాహనాలు పెట్టుకుని వెళ్ళి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా, జిల్లా వాప్తంగా టిడిపి, బిజేపి, కాంగ్రెస్ జనసేనకు సంబంధించిన నేతలకు సైతం ఆయా పార్టీలకు చెందిన నేతలకు శు భాకాంక్షలు తెలిపారు. కాగా, జిల్లాలోని అధికారులు, ఎస్పి, డిఎస్పి, సిఐలు ఆయా నియోజక వర్గంలోని ఎమ్మెల్యేలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

- మంత్రి,ఎమ్మెల్మేలు, ఎమ్మెల్సీలకు శుభాకాంక్షలు
- టిడిపి నేతలకు శుభాకాంక్షలు తెలిపిన కార్యకర్తలు
- వేడుకల సందర్భంగా పోలీసుల పగడ్బంధీ చర్యలు
- ప్రతి ఒక్కరికి సోషల్ మీడియాలో సందేశాలు
- ఎన్నికల ఏడాది కావడంతో మరింత ఉత్సాహం

## కోర్టు డైరీని ఆవిష్కరించిన జడ్జిలు త్రైషిద్ హుస్సేన్, గౌస్



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్ ) 2024 కోర్టు డైరీని సత్తెనపల్లి 1వ.అదనపు మున్సిఫ్ మెజిస్ట్రేట్ ఎ.త్రైషిద్ హుస్సేన్, 2వ.అదనపు జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ గౌస్ లు ఆవిష్కరించి న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు మారూరి లింగారెడ్డి, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఎపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నరిశేటివేణుగోపాల్, ఎపిపి బగ్గీ నరసింహారావు, గంగూరి అజయ్ కుమార్, అంకాళ్ళ వెంకటేశ్వర్లు, కోటగిరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పలువురి దాతృత్వంతో అన్నదాన కార్యక్రమం



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి పట్టణం "హెల్ప్ ఫౌండేషన్" ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా కూరగాయల మార్కెట్ ప్రాంతంలో దూళిపాళ్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి గోలి శ్రీనివాసరావు, సత్తనపల్లి పట్టణానికి చెందిన శ్రీ బాలాదిత్య మల్టీ స్పెషాలిటీ వైద్యులు కొమ్మూరి బాజీ బాబు, వేగ డిజిటల్ షేక్ నూరుల్లా వారి దాతృత్వంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా "హెల్ప్ ఫౌండే షన్" వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లి బాబు మాట్లాడు తూ... అన్నదానంకోటి గోవు ల దానంతో సమానమని, మనం చేసే దానములో స్వార్థం లేకుండా ఏ ఫలితము ఆశించకుండా చేస్తే ఆ దేవుడే దానాన్ని గ్రహించటానికి వస్తాడని, అలాంటి దానాలలో అన్నదానం గొప్పదని పరిచయము లేని మనిషికి ఆశించకుండా చేసే సహాయమే మానవత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ ఫౌండేషన్ సభ్యులు సురేష్, సోమ శేఖర్, కంచర్ల కౌశిక్ దొర, కంచర్ల రాహుల్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి గాలికుంటు వ్యాధి టీకాల పంపిణీ



నరసరావుపేట మేజర్ న్యూస్ కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పశువుల గాలికుంటు టీకాల పంపిణీ కార్యక్రమం జాతీయ పశు వ్యాధి నివారణ కార్యక్రమం ఈనెల రెండవ తేదీ నుంచి దేశవ్యాప్తంగా ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా పశుసంవర్ధక శాఖా సంచాలకుల వారు గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి టీకాలను ఆవిష్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా గాలికుంటు టీకాల కార్యక్రమం ప్రారంభం కానుండగా ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించుటకు గాను జిల్లా పర్యవేక్షణ కేంద్రాన్ని స్థాపించటం జరిగింది. గాలి కుంటు టీకాల నిర్వహణ కార్యక్రమంపై సంబంధించిన జిల్లా పర్యవేక్షణ కేంద్రానికి చైర్మన్ గా జిల్లా కలెక్టర్ ఉండగా, జిల్లా పశు సంవర్ధక శాఖా సంచాలకుల వారు కన్వీనర్ గ వ్యవహరించటం జరుగుతుంది. కాగా నరసరావుపేట నియోజక వర్గ పశు సంవర్ధక శాఖా ఉప సంచాలకుల వారు మరియు నరసరావుపేట నియోజక వర్గ పశు సంవర్ధక శాఖా సహాయ సంచాలకుల వారుసభ్యులుగా వ్యవహరించటం జరుగుతుంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివ శంకర్ మాట్లాడుతూ జిల్లా పశు సంవర్ధక శాఖ సిబ్బంది అయిన వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ మరియు అసిస్టెంట్ డైరెక్టర్స్,పారా వెటర్నరీ సిబ్బంది మరియు సచివాలయ పశు సంవర్ధక సహాయకులు మొదలగు వారందరికీ గాలి కుంటు కార్యక్రమాన్ని ఉద్దేశించి తగు సూచనలు చేశారు.

# రానున్న ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధించాలి "కన్నా"





సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తనపల్లి పట్టణం, రఘురాం నగర్ లోని "కన్నా" క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీమంత్రి, నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణకు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వందలాది మంది హాజరై, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించి రాష్ట్రంలో అధికారం చేపట్టాలని పలువురు కాంక్షించారు. అంతేకాకుండా.. సత్తెనపల్లి నియోజకవర్గం నుండి కన్నా లక్ష్మీనారాయణ విజయం సాధించి మంత్రి కావాలని నాయకులు ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కన్నా లక్ష్మీనారాయణను శాలువ, పూలదండలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. "కన్నా"కు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో... సత్తెనపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎల్లినేడి రామస్వామి, మాజీ వైస్ చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, చౌట శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ల అమరేశ్వర రావు, పల్లపాటి పెద్దిరాజు, బత్తుల నాగేశ్వరరావు, నాయకులు పూజల చిన్న వెంకట కోటయ్య, ఆళ్ల సాంబయ్య బోడెపూడి రాజేశ్వరి, పచ్చల నాగేశ్వరరావు, అంకాళ్ళ ప్రభుదాసు, ముత్తినేని నరేంద్ర, తదితరులు ఉన్నారు.

## "చిట్టా"ఆధ్వర్యంలో జయహో జగనన్న కార్యక్రమం



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన ముప్పాళ్ళ గ్రామంలో "జయ హో జగనన్న" కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చిట్టా విజయభాస్కర్ రెడ్డి హాజరై ప్రసంగించారు. త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా "జగనన్న"ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని విజయభాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. తొలుత గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు యువకులు మహిళలు పెద్దలు చిన్నారులు అందరూ ఈ ర్యాలీలో పాల్గొని "జయహో జగనన్న" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సుభాని, శ్రీనివాసరావు, రహంతుల్లా, నాగుల్ మీరా, ఆదాం సాహెబ్, ఖాసీం, అల్లా బక్షు, గన్ని, షేక్ బాజీ, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: మాచర్ల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంచార్జ్ డాక్టర్ యరమల రామచంద్రారెడ్డిని ఘనంగా సన్మానించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ఆకాంక్షించారు.

# పేదలకు బియ్యం పంపిణీ



మాచర్ల, మేజర్‌న్యూస్: నూతన సంవత్సర సందర్భాన్ని పురస్కరించుకుని రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల మరియు లవ్ అండ్ లాఫ్ వాకింగ్ సభ్యులు సంయుక్తంగా మాచర్ల పట్టణంలోని శ్రీశైలం రోడ్లో ఉన్న లెప్రసీ కాలనీ నందు నివాసం ఉం టున్న కుటుంబ సభ్యులందరికీ సుమారు 25 వేల రూపాయల విలువైన బియ్యం, పప్పు దినుసులను అందిం చడం జరిగింది.ఈ కార్యక్ర మంలో రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల అధ్యక్షులు చిన్ని సత్యనారాయణ, సెక్రటరీ పఠా న్ నాగూర్ వలి, లవ్ అండ్ లాఫ్ వాకింగ్ ప్రెసిడెంట్ చిట్టేటి మౌనిక, సెక్రటరీ రాజేష్, చిట్టేటి( మార్కెట్) నాగేశ్వ రరావు లతో పాటు క్లబ్ సభ్యులు దరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కొండవీటి రామకోటయ్య మా ట్లాడు తూ సమాజం నందు గల అనా థలకు, అనారోగ్య బాధితులకు, సహాయపడే విధంగా ప్రతి సంవత్స రం ఇటువంటి కార్యక్రమాలను నిర్విరామంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

## పరివర్తనలో "జొన్నలగడ్డ" జన్మదిన వేడుకలు




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: జై భీమ్ రావు భారత్ పార్టీ(జేబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా సోమవారం సత్తెనపల్లి పరివర్తన మానసిక ఆశ్రమ పాఠశాల్లో వేడుకలు కనుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ... మానసిక వికలాంగులను అక్కున చేర్చుకొని వారికి తమ వంతుగా తోడ్పాటు అందించాలని పిలుపుని చ్చారు. స్వచ్ఛంద సంస్థలతోపాటు ప్రభుత్వాలు కూడా వీరిపట్ల మరింత బాధ్యత తీసుకోవాలన్నారు. మా పార్టీ అధినేత జడ శ్రావణ్ కుమార్, నేను వీరికి అండగా ఉండేందుకు తమవంతుగా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఆయన తెలిపారు. అనంతరం ఆయన జన్మదిన కేకు ను కోసి పలువురు కి పంపిణీ చేశారు. ఈనేపథ్యంలో చిన్నారులకు పండ్లు పంపిణీ చేసి అన్నసంతర్పణ నిర్వహించారు. తొలుత పట్టణంలో సీయోను లూథరన్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మహంకాళి వెంకట్రావ్, వర్ల వెంకటేశ్వర్లు, శేవ రమేష్, నంది గంగురవయ్య, చిట్టిబాబు, చెన్నం శెట్టి రామకృష్ణ, పూర్ణచంద్రరావు, కొరబండి రాబర్ట్ , కిషోర్ మహిళలు పాల్గొన్నారు.

## జనసేన - తెలుగు దేశం పార్టీల పొత్తుతో కూడిన సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడితే ప్రజలకు మేలు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు నాయకత్వంలో పట్టణంలోని జనసేన పార్టీ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా భారీ కేక్, వీర మహిళ నామాల పుష్ప పుట్టిన రోజు సందర్భంగా మరో కేక్‌ను నియోజ కవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం పార్టీ నా యకులు, కార్యకర్తలు శాలువ, పూల దండలు, పుష్పగుచ్ఛాలతో బొర్రాను ఘనంగా సత్కరించారు..ఈ సందర్భ ంగా బొర్రా మాట్లాడుతూ.. జనసేన పార్టీ – తెలుగు దేశం పార్టీల పొత్తుతో కూడిన సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడితే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి సాంబశివరావు, సత్తెనపల్లి పట్టణ 7వ వార్డు కౌన్సిలర్ రంగ శెట్టి సుమన్, జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యుడు బత్తుల కేశవ, మండల పార్టీ అధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వ రావు, తాడువాయి లక్ష్మీ, తోట నరస య్య, మరియు జిల్లా, నియోజకవర్గ, పట్టణ, గ్రామ నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# వైసీపీ సరికొత్త ప్రణాళిక.. ఇక దంచుడే.. దంచుడు..!!

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా అధ్యక్షులకు అప్పజెప్పే అవకాశాలుఉన్నట్లు తెలుస్తోంది.

**సంక్షేమం..అభివద్ధిపైనే ఫోకస్:**

ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమం అభివృద్ధిపైన ప్రధాన ఫోకస్ పెట్టాలని భావిస్తున్నారు. ఇప్పటి వరకు 98 శాతం చేసిన వాగ్దానాలను అమలు పరిచామన్న విషయాన్ని కూడా ప్రజలకు వివరించాలని, అదే విధంగా అభివృద్ధి ఏం చేశామో కూడా చెప్పాలను నిర్ణయించారు. ఈ విషయంలంతో ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు నిజం కావన్న సత్యాన్ని ప్రజలకు విరించాలని కూడా ఆదేశించినట్లు తెలుసోంది.

**10 లేదా 14లోగా 175 అభ్యర్థుల ప్రకటన..?**

ఈ నెల 10 లేదా 14 తేదీలోగా 175 అసెంబ్లీ అభ్యర్థుల క్రటనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించనున్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే అన్నీ జిల్లాలపై కసరత్తు చేసిన మఖ్యంమంత్రి జాబితాను విడుదల చేయాలన్న భావనలో ఉన్నారు. అయితే కొన్ని జనసేన, టిడిపి కలయిక కారణంగా కొన్నఇ మార్పులు అదే విధంగా బిజేపి కూడా వారితో జత కడితేమరో వ్యూహన్ని అమలు చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా కొన్ని ఎంపిల సీట్ల విషయంలో కూడా తర్జన భర్జన జరుగతున్నట్లు కూడా సమాచారం అందుతోంది.ఎంపిలకు సంబంధించి ఎమ్మెల్యేల ఇచ్చే లావా దేవీల విషయంలో కూడా కొంత మందికి స్పష్టత రాకపోవడంతో వారిని కూడా 3,4,5 తేదీలలో మాట్లాడి ఫైనల్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద ప్రతి పక్షాల కంటే ముందుగానే నిర్ధిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్ళాని నయా స్కెచ్ రూపొందిస్తున్నారు.

## ఆనందోత్సాహాలతో నూతన సంవత్సర వేడుకలు

**రెంటచింతల మేజర్ న్యూస్ :** కొత్త ఆశలు,సరికొత్త ఆలోచనలతో నూతన ఏడాదిలోకి అడిగిడుతున్న వేళ గత రాత్రి నుంచే సర్వత్రా ఆనందోత్సవాలు కనిపించాయి. ఉత్సాహం ఉప్పొంగి.. ఆనందోత్సవాలు వెల్లివిరిశాయి. ఆదివారం సాయంత్రం నుంచి అర్ధరాత్రి దాటే వరకు మండలంలో సందడి నెలకొంది. విభిన్న ఆకారాల్లో కేకులు,యువత కేరింతలు,పుష్పగుచ్ఛాలతో విరుల సోయగాలు, బిర్యానీ సెంటర్ల వద్ద ఘుమఘుమలు నూతన సంవత్సర ఆగమనవేళ మండల వ్యాప్తంగా నెలకొన్న సందడి.ప్రతి ఇంటి ముంగిటా మహిళలు అందమైన రంగవల్లులతో నూతన సంవత్సరాన్ని సూచిస్తూ పలు వర్ణాలు, పువ్వులతో తీర్చిదిద్దారు. గతాన్ని వదిలి నూతన ఏడాదికి స్వాగతం పలికారు. నూతన సంవత్సర సంబరాల్లో భాగంగా క్రైస్తవ మందిరాలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. స్థానిక కానుక మాత దేవాలయం,లూధరన్ చర్చిలో జరిగిన ప్రార్ధనల్లో విచారణ గురువులు, పాస్టర్లు క్రీస్తు మార్గంలో పయనించాలని విశ్వాసులకు ప్రభువు వాగ్దానాలు అందజేశారు. అనంతరం కేక్ కోసి పంచిపెట్టారు. పెద్ద సంఖ్యలో ప్రార్ధనలో విశ్వాసులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ఎంపీపీ దాసరి చౌడేశ్వరి పాల్గొని ఎంపీడీవో మహాలక్ష్మి తో కలిసి కేక్ కట్ చేశారు. నూతన సంవత్సరంలో ప్రజలు సుఖశాంతులతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

## ఘనంగా స్వాగతించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుంచి వైసీపీ నాయకులు భారీగా తరలివచ్చారు. పలువురు కేకులను కట్ చేయించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అందరినీ ఘనంగా స్వాగతించి పేరు పేరునా ఆప్యాయంగా పలకరిస్తూ శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2024 ఏడాదిలో అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. సీఎం జగనన్న పాలనలో అందరికీ మంచి జరుగుతుందన్నారు. నరసరావుపేట నియోజకవర్గ పరిధిలోని మండలాలు మరియు పట్టణం, గ్రామ నుంచి భారీగా నాయకులు తరలివచ్చారు..స్థానిక ప్రజాప్రతినిధులు, ఎంపీపీలు, వైస్-ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఏ.ఎం.సి చైర్మన్, కమిటీ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల పార్టీ అధ్యక్షులు, జేసిఎస్ కన్వీనర్లు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, వార్డ్ ఇన్చార్జిలు నియోజకవర్గంలోని పలువురు ప్రముఖులు, పలు వ్యాపారస్తులు మరియు వివిధ నియోజకవర్గాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, రెవెన్యూ అధికారులు, పోలీసు శాఖ అధికారులు, వ్యవసాయ అధికారులు, హౌసింగ్ కార్పొరేషన్ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, విద్యుత్ అధికారులు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, పౌర సరఫరా శాఖ అధికారులు, విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఉద్యానవన శాఖాధికారులు, మత్స్యశాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటరీలు, వివిధ శాఖల అధికారులు నరసరావుపేట శాసనసభ్యులను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వైసీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**మాచర్ల టౌన్, మేజర్ న్యూస్ :** మాచర్ల పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో 2024 నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ విప్ పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్ మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ముందుగా పట్టణంలోని నగరేశ్వర ఆలయం, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆలయం, వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం, బస్టాండ్ సెంటర్ లోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం నందు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మరియు ప్రజా ప్రతినిధులతో కలసి ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ 2024 నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి మరింత నూతన ఉత్తేజాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డికి శుభాకాంక్షలు తెలపడానికి పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ కార్యాలయానికి చేరుకొని ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు, పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమర్కొండారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మరుమాముల శ్రీనివాసశర్మ, మున్సిపల్ మాజీ చైర్మన్లు తురక కిషోర్, బోయ రఘురామిరెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏడు స్థానాల్లో టీడీపీ జెండా ఎగురవేస్తాం

- పల్నాడు టీడీపీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు
- ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా పార్టీ అధ్యక్షులు జీవి ఆంజనేయులు పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా నరసరావుపేట నియోజకవర్గ ఇంచార్జి చదలవాడ అరవింద్ బాబు, రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రాము, రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా పార్టీ అధ్యక్షులు జీవి ఆంజనేయులు మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా జిల్లాలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నో కష్టాలను, తప్పుడు కేసులను ఎదుర్కొన్నారని, రాబోయే ఎన్నికల్లో జిల్లాలోని 7 స్థానాలలో తెలుగుదేశం జెండాని ఎగుర వేసి, పార్టీ అధికారం లోకి రాగానే కష్ట పడిన ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని అన్నారు. అధికార పార్టీ అండతో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల అందరికీ ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఇన్చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ , అధికార పార్టీ చేస్తున్న అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళుతున్ననని అన్నారు. రాబోయే ఎన్నికల్లో నరసరావుపేట గడ్డ పై టిడిపి జెండా ఎగురవేసి, కష్ట పడిన ప్రతి కార్యకర్తలు అండగా ఉంటానని అన్నారు.రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రాము మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టిడిపి జనసేన కూటమితో 160 సీట్లతో అఖండ మెజారిటి తో గెలిచి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని అన్నారు.డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యువ నాయకులు లోకేష్ యువగళం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పాద యాత్ర చేసి ప్రజలు పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారనీ, అధికారం లోకి వచ్చిన వెంటనే వారి సమస్యలను తీరుస్తారని, అలాగే అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారుల పై కూడా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా రాబోయే ఎన్నికల్లో నరసరావుపేట గడ్డ పై టిడిపి జెండాను ఎగురవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు కడియాల లలిత్, రాష్ట్ర నాయకులు గొట్టిపాటి జనార్ధన్ బాబు, మన్నన్ షరీఫ్, రఫీ, కనుమూరి లక్ష్మి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్ట కిరణ్, ఉపాధ్యక్షులు నల్లమేకల సాంబశివరావు, అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, కార్యనిర్వాహక కార్యదర్శి కోసూరి వీర రాఘవులు, జిల్లా మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయ్ శ్రీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు సాతులూరి కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షులు కోటా నాయక్, మహిళా ప్రధాన కార్యదర్శి రాజేశ్వరి, పట్టణ అధ్యక్షులు కడియాల రమేష్, రూరల్ అధ్యక్షులు విశ్వేశ్వరరావు తదితర నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరంలో టీడీపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం

### నరసరావుపేట టీడీపీ కార్యాలయానికి పోటెత్తిన పసుపు సైన్యం



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నూతన సంవత్సర సందర్భంగా సోమవారం నరసరావుపేట టీడీపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం వెల్లి విరిసింది.గత సంవత్సరంలో అనుభవించిన బాధలన్నీ మరిచిపోయి.జనవరి ఒకటి 2024 సంవత్సరానికి సంతోషంగా స్వాగతం పలికారు. 2023 సంవత్సరంలో వైసీపీ నాయకుల దుర్మార్గాలకు,దుశ్చర్యాలకు వ్యతిరేకంగా కార్యకర్తలకు అండగా చదలవాడ అరవింద బాబు రాజీ లేని పోరాటం చేశాడు.తెలుగుదేశం పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోవడంలోను,వైసీపీ నాయకులు అవినీతి,అక్రమాలను బహిర్గతం చేయడంలోనూ అరవింద బాబు వెనుకడుగు వేయలేదు.తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సంక్షేమ పథకాలు, అవినీతి పై అరవింద బాబు చేసిన రాజీలేని పోరాటం,కార్యకర్తలకు అండగా నిలబడిన విధానం నియోజకవర్గంలో అరవింద బాబును,రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు గెలుస్తారని ప్రజల స్పష్టం చేశారు.నూతన సంవత్సరం సందర్భంగా టీడీపీ కార్యాలయం ప్రత్యేక శోభను సంతరించుకుంది.నియోజకవర్గ వ్యాప్తంగా వేలాది మంది ప్రజలు,టీడీపీ నాయకులు,కార్యకర్తలు తరలివచ్చి అరవింద బాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అరవింద బాబు ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి కార్యకర్తల కోసం ఏర్పాటు చేసిన విందు భోజనాల కార్యక్రమంలో పాల్గొని విందు చేశారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వచ్చే ప్రజలతో పార్టీ కార్యాలయం కిక్కిరిసిపోయింది. తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదర అభిమానాలు చూసి రాజకీయాల నుంచి దూరంగా జరిగిన నేతలు సైతం రాజకీయంగా యాక్టివ్ అవుతున్నారు.అహంభావాలకు పోకుండా ప్రతి నాయకుడు టీడీపీ కార్యకర్తలను వెంట పెట్టుకొని పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలో పాల్గొన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో చంద్రబాబు గెలుపు సంచలనంగా మారబోతుందని, నియోజకవర్గంలో అరవింద బాబు గెలుపు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో కొత్త వరవడి సృష్టించబోతుందని టీడీపీ శ్రేణులు జోష్యం చెప్పారు.

## జనసేన ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** నాదెండ్ల మండల పరిధిలోని గణపవరం గ్రామంలో ఉన్న మండలనేని ఫంక్షన్ హాల్ లో జనసేన నాయకులు ఆముదాల లీలా కిషోర్. తులం శీను మండల నేని సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో చిలకలూరిపేట మున్సిపల్ టిడిపి ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు పాల్గొన్నారు. జనసేన టిడిపి నాయకులు కలిసి నూతన సంవత్సర భారీ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో జనసేన టిడిపి ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని పేర్కొన్నారు. గడిచిన నాలుగున్నర ఏళ్లుగా చిలకలూరిపేట నియోజకవర్గంలో దోపిడీ తప్ప అభివృద్ధి లేదని పాలకుల దగ్గర నుంచి అధికారుల వరకు ప్రతి పనికి ఒక రేటు కట్టి డబ్బులు వసూలుకు పాల్పడ్డారని ప్రభుత్వ మున్సిపల్ ప్రజాధనాన్ని ఇష్టారాజ్యంగా దోచుకున్నారని తెలిపారు . జనసేన టిడిపి పొత్తుపై ఓర్వలేక దిగజారుడు ఆరోపణలకు పాల్పడుతున్నారని అన్నారు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా జనసేన టిడిపి ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ఆయన తెలిపారు.

## ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు



వినుకొండ, మేజర్‌న్యూస్: స్థానిక గీతాంజలి రెసిడెన్షియల్ క్యాంపస్ నందు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలుకు గీతాంజలి విద్యా సంస్థల డైరెక్టర్ యేండ్లూరి శేషగిరిరావు ముఖ్య అతిధిగా విచ్చేసి చిన్నారులకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమలోని చెడు గుణాలు ఏవైనా వున్నచో వాటిని గడచిన సంవత్సరంతో పాటే వదిలి వేసి నూతన మనస్సుతో మంచి గుణాలు అలవర్చుకొని ఈ నూతన సంవత్సరంలో చక్కగా విద్యను అభ్యసిస్తూ మంచి మార్కులు సాధించి మంచి విద్యార్థులుగా నిలవాలి అని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క విద్యార్థి కనీసం ఒక మంచి లక్షణమైన అలవార్చుకోవాలి అని కోరారు. అలాగే పెద్దలను గౌరవించాలి, తల్లిదండ్రులను ప్రేమించాలి అని కోరారు. అనంతరం న్యూ ఇయర్ కేక్ కట్ చేసి చిన్నారులకు అందించారు. న్యూ ఇయర్ సందర్భంగా చిన్నారులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. వేడుకలలో ప్రిన్సిపాల్ శ్రీమతి టి. కృష్ణవేణి, వై. యల్. కిషోర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొ న్నారు.

## మక్కెన కార్యాలయం నందు నూతన సంవత్సర వేడుకలు



వినుకొండ మేజర్ న్యూస్: నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు కొత్తపేట నందు గల తన కార్యాలయం నందు నూతన సంవత్సర వేడుకలు అత్యంత వైభవపేతంగా భారీ కేకును కట్ చేసి కార్యకర్తలకు పంచారు . ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖశాంతులతో అలానే రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు అనంతరం నరసరావుపేటలోని ఎంపీ శ్రీకృష్ణదేవరాయలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మాజీ మంత్రివర్యులు కాసు కృష్ణారెడ్డిని కలసి దుశ్యాలతో పూలమాలలతో ఘనంగా సత్కరించాడు మక్కెన వెంట పాపసాని బ్రహ్మయ్య .రామిరెడ్డి కర్రీ శీను గుంటకల్ ప్రసాద్ అనుముల ప్రసాద్ నరాల శెట్టి శ్రీనివాసరావు రెడ్డి వెంకటరత్నం గుడివాడ గురునాథం నాగూర్, నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వం అంగన్వాడీల డిమాండ్ లు నెరవేర్చాలి



వినుకొండ, మేజర్‌న్యూస్: పట్టణం లోని సురేష్ మాల్ రోడ్ నందు అంగనవాడి సమ్మె 21వ రోజు ముగ్గులు వేసి నిరసన తెలిపారు. జనవరి ఒకటి నూతన సంవత్సర సందర్భంగా కేక్ కట్ చేసి ఈ నూతన సంవత్సరంలో అయినా ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పట్టించుకోని వారి డిమాండ్ నెరవేరాలని ఆకాంక్షించారు ప్రభుత్వం 21 రోజులు అయినా ప్రభుత్వం ఇంతవరకు స్పందించలేదు ప్రతిపక్షాలు ప్రజలు అందరూ ప్రభుత్వాన్ని నిరసిస్తూ ఇన్ని రోజులు ఆడవాళ్లు రోడ్లమీద ఉన్నారు అయినా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదు అని విమర్శించారు ఈ కార్యక్రమానికి అంగనవాడి జిల్లా కార్యదర్శి గుంటూరు మల్లేశ్వరి హాజరై ఇలాంటి ప్రభుత్వాన్ని గతంలో ఎప్పుడూ చూడలేదు అని ఇన్ని రోజులు అంగన్వాడీలు సమ్మె చేసిన ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదు అని విమర్శించారు సిఐటియు జిల్లా అధ్యక్షుడు హనుమంత రెడ్డి ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ సిఐటియు జిల్లా కోశాధికారి ప్రసన్న కుమారి ఇంకా సెక్టార్ లీడర్స్ మున్ని పి ఉమాశంకరి బీబీలు నాగజ్యోతి కృష్ణకుమారి జి పద్మ పద్మావతి శారద శ్రీదేవి తిరుమల దేవి కార్యకర్తలు హెల్పర్సు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలిపారు.

# మంత్రి అంబటికి అభినందనల వెల్లువ

## నూతన ఏడాదిని పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి అంబటి






సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్: నూతన ఏడాదిని పురస్కరించుకొని రాష్ట్ర జల వనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు కార్యాలయం కిటకిటలా డింది. నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు, అధికారులు, ప్రభుత్వ సిబ్బందితో మంత్రికి వెల్లువ లా అభినందనలు తెలియజేశారు. ముందుగా నా యకులు ఏర్పాటు చేసిన నూతన సంవత్సర కేకును కట్ చేసి వారికి తినిపించి శుభాకాంక్షలు తెలి యజేశారు. ఈ సందర్భంగా మంత్రి రాంబా బు మాట్లాడుతూ రాష్ట్ర నియోజకవర్గ ప్రజానీ కాని కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశా రు. ఏడాది కాలమంతా రాష్ట్రం సుభిక్షంగా ఉండా లని ఆయన ఆకాంక్షించారు. సివిఆర్, సిఐ టియు తది తర మీడియా,ప్రజా సంస్థల క్యాలెండర్లను మం త్రి ఆవిష్కరించారు. రాజుపాలెం మండలం దేవరంపాడు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు "మనోవంచాఫలసిద్ధిరస్తూ" అంటూ ఆశీర్వదించి, స్వామి వారి ఆశీస్సులను అందించారు. సత్తెనపల్లి ఆర్డీవో రాజకుమారి మంత్రి అంబటి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. డి.ఎస్. పి ఆదినారాయణ డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలతో కలసి వచ్చి మంత్రి అంబతికి శుభాకాం క్షలు తెలియజేశారు. పట్టణ, నాలుగు మండలాల ప్రజా ప్రతినిధులు, నాయ కులు, క్రియాశీలక కార్య కర్తలు, వైఎస్ఆర్సిపి అను బంధ సంఘాల బాధ్య లు, సోషల్ మీడియా కన్వీ నర్లు, పలుశాఖల కీలక అధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్: అయోధ్య రాముని అక్షింతలు కరపత్రము అయోధ్య రామాలయ ఫోటోలతో చెరువుకట్ట బజారులోని గృహాలలో అన్నింటినీ తిరిగి అక్షిం తలు పంచుట గురించి, జనవరి 1 వ తేదీ నుండి అక్షింతలు పంచే కార్యక్రమం ఉన్నది కావున మన గృహస్తులందరూ సహకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ అయోధ్యలో రామాలయ నిర్మాణం కులమత బేధాలు లేకుండా భారతీయులందరికీ గర్వకారణమని మతసామరస్యంలో కలిగిన మన భారతదేశంలో అయోధ్య రామునికి మందిరం నిర్మించడం భారతీయుల అందరి కల అని, ఆ కలని జనవరి 22న తీర్చుకో పోతున్నామన్నారు. ఈ సందర్భంగా మనకు వచ్చిన అక్షింతలు ఎంతో పవిత్రంగా భావించి, శోభాయాత్ర నిర్వహించి పంపిణీ కార్యక్రమం ప్రారంభిస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో దీకొండ వెంకటస్వామి,అనంతుల శ్రీనివాసరావు, దీకొండ వెంకటేశ్వర్లు, ములుగూరి నాగరాజు,వెన్ను శివరా వు,ఆదిమూలం నాని,వెన్ను శివ పాల్గొన్నారు.

# టిడిపి ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: మాచర్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. వేడుకల్లో భాగంగా ముం దుగా స్వర్గీ య నందమూరి తారకరా మారావు విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పం చారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసేందుకు తెలుగుదేశం, జనసేన పార్టీ శ్రేణులు పార్టీ కార్యాలయానికి చేరుకుని ఆయనకు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి నియోజకవర్గ ప్రజలందరికీ నూతన శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిరుమామిళ్ల మధుబాబు, తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, మేకల దాసు,సాతు లూరి కుమార్, మున్నా రాంబాబు యాదవ్, నేరేటి వీరస్వామి, గోగుల సీతారెడ్డి,కొమ్మెర దుర్గారావు, బాబుఖాన్, వజ్రం నాయక్, బండారు కృష్ణవేణి, నాగూర్ భాష మండల పార్టీ అధ్యక్షులు శివా రెడ్డి, లక్ష్మీనారాయణ,అబ్బిరెడ్డి, జానకి రామయ్య,లక్ష్మీనారాయణ జనసేన పార్టీ నాయకులు నక్షత్ర ప్రసాద్, పులిహరి,భూస రామాంజనేయులు, నరసింహారావు, కృష్ణ బాబు,లాల కృష్ణ తెలుగుదేశం జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు అందించిన అమరలింగేశ్వర స్వామి దేవాలయ అర్చకులు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: నూత న సంవత్సరాన్ని పురస్కరించుకొని అమరావతి అమరలింగేశ్వరస్వామి దేవస్థాన అర్చకులు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ని ఆశీర్వదిం చారు. గుంటూరులోని ఎమ్మెల్యే నివాసానికి వచ్చిన వేదపండితులు శాస్త్రోక్తంగా ఆశీర్వదాలు అందజే శారు. స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం నియో జకవర్గ ముఖ్య నాయకులు ఎమ్మెల్యేని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.లిఎంపీ శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయలుని కలిసిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు నూతన సంవత్సరం సందర్భంగా పెదకూరపాడు శాసనసభ్యులు నం బూరు శంకరరావు ఎంపీ శ్రీ లావు శ్రీకృష్ణదే వరాయలు ని కలిశారు. గుంటూరులోని ఎంపీ నివాసానికి వెళ్లి.. శాలువాతో సత్కరించి.. నూత న సంవత్సర శుభాకాంక్షలు తెలి యజేశారు. ఘనంగా నూతన సంవ త్సర వేడుకలు శుభాకాంక్షలు తెలియ జేసిన ఎమ్మెల్యే నంబూరు శంకం ౕరావు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. గుంటూ రులోని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కార్యాలయం లో వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. నూతన సంవత్సరాన్ని పురస్క రించుకొని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది.. ఎమ్మెల్యే గారిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నవ్యాంధ్ర చరిత్రలో నవశకానికి నాంది కాబోతున్న 2024: ప్రత్తిపాటి

## ప్రత్తిపాటి ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

చిలకలూరిపేట మేజర్ న్యూస్: నవ్యాంధ్ర చరిత్రలో 2024 నూతన సంవత్సరం నవశకానికి నాంది కాబోతోందన్నారు మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. కష్టాలు, పేదరికం లేని ఆ నవ సమాజం దిశగా తెలుగుదేశంపార్టీ అధినేత చంద్ర బాబు భరోసానే అందరికీ కొండంత అండ కానుందన్నారు. సోమవారం ఆయన నివాసంలో నూతన సంవత్సర సంబరాలు భారీ ఎత్తున నిర్వహించారు. కిక్కిరిసిన పార్టీ కార్యకర్తలు, నాయకుల సందోహం మధ్య ఘనంగా జరిగాయి వేడుకలు. ప్రతి అడుగులో తోడుగా ఉండే ప్రియతమ నేతకు శుభాకాంక్షలు తెలప డానికి పెద్ద ఎత్తున స్థానికులూ తరలి వచ్చారు. స్థానిక తెలుగుదేశం పార్టీ



నేతలు, శ్రేణులు తీసుకుని వచ్చిన కేకులు కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు ప్రత్తిపాటి. అనంతరం వారందరి సమక్షంలోనే 2024 క్యాలెండర్లను ఆవిష్కరించారు. అన్ని గ్రామాల నుంచి వచ్చిన నాయ కులు, కార్యకర్తల కోసం ప్రత్యేకంగా విందు భోజనాలు ఏర్పాటుచేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఈ సందర్భంగా మాట్లాడిన మాజీమంత్రి ప్రత్తిపాటి కొత్త సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరు కున్నట్లు తెలిపారు. త్వరలో రానున్న చంద్రన్న పాలనలో అందరికీ ఏ ధోకా లేకుండా చూసుకునే బాధ్యత తెలుగు దేశం పార్టీది అన్నారు ప్రత్తిపాటి. నాయ కులు, కార్యకర్తలంతా ఎన్నికల్లో ఇంతకు రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అధినేత చంద్రబాబు, యువనేత లోకేష్ నాయకత్వంలో నూతన శకానికి ఆరంభంగా 2024 చరిత్రలో నిలిచిపోవాలని ప్రత్తిపాటి ఆకాం క్షించారు.

# చిలకలూరిపేటలో జన సందోహంతో కిక్కిరిసిన మల్లెల రాజేష్ నాయుడు నూతన సంవత్సర వేడుకలు

## వైసిపి చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడుకి నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ



చిలకలూరిపేట మేజర్‌న్యూస్: చిలకలూరిపేటలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటుచేసిన 2024 నూతన సంవత్సర వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఎన్నార్టీ సెంటర్ సమీపంలోని పాత పశువుల సంత ప్రాంగణంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు.

వెల్లువలా తరలివచ్చిన అశేష జన సందోహంతో ప్రాంగణం కిక్కిరిసింది. వివిధ శాఖల ప్రభుత్వ అధికారులతో పాటు చిలకలూరిపేట పట్టణం, చిలకలూరిపేట, యడ్లపాడు, నాదెండ్ల మండలాల నుంచి పార్టీశ్రేణులు భారీగా తరలివచ్చి రాజేష్ నాయుడుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి అభిమానం చాటుకున్నారు. భారీ గజమాలలు, పూల బొకేలు, శాలువాలతో రాజేష్ నాయుడుని సత్కరించి శుభా కాంక్షలు తెలియజేశారు.

ఎమ్మెన్నార్ యూత్ ఏర్పాటుచేసిన భారీ గజమాల నమూనా కేకు అందరి దృష్టిని ఆకర్షించింది. సభా ప్రాంగణంలో వీనుల విందైన ఆర్కెస్ట్రా అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపింది. వేలాదిమందికి విందు ఏర్పాటు చేశారు. ముందుగా పార్టీ నాయకులతో కలిసి రాజేష్ నాయుడు భారీ కేకు కట్ చేసి నియోజకవర్గ ప్రజానీకానికి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు.

## మర్రి రాజశేఖర్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మల్లెల రాజేష్ నాయుడు



చిలకలూరిపేట మేజర్‌న్యూస్: ఎమ్మెల్సీ, కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు జిల్లాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ మర్రి రాజశేఖర్‌కి చిలక లూరిపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణంలోని లక్ష్మీపురంలోని మర్రి రాజశేఖర్ నివాస గృహానికి సోమవారం ఉదయం వెళ్ళిన రాజేష్ నాయుడు రాజశేఖర్ కి పుష్పగుచ్ఛం అందజేసి గజమాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దివంగత మాజీ ఎమ్మెల్యే సోమేపల్లి సాంబయ్య కుమారుడు వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు సోమేపల్లి వెంకటసుబ్బయ్య కి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, మునిసిపల్ వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొప్పురావూరి పటేల్, సత్యనారాయణ , మైనార్టీ సెల్ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి, మునిసిపల్ కో ఆప్షన్ ఉన్ సభ్యులు పోలిశెట్టి మస్తాన్ రావు, మాజీ కౌన్సిలర్ సాపా సైదా వలి, రామిశెట్టి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు




వినుకొండ మేజర్‌న్యూస్: పట్టణంలోని వైయస్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. పట్టణంలోని వైయస్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న అశేష ప్రజానికం ఒత్తిడితో రోడ్లన్నీ జనసంద్రంగా మారాయి. అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపేందుకు పోటీపడ్డారు. వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తల ఘన స్వాగతం తో హోరెత్తిన వినుకొండ గడ్డ జై బొల్లా బ్రహ్మన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ ప్రాంగణం అంతా హోరెత్తింది. నాయకులు, కార్యకర్తల తో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకుని అనంతరం ప్రజలని ఉద్దేశించి శాసన సభ్యులు బొల్లా బ్రహ్మ నాయుడు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గస్థాయి నాయకులు అధికారులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీవికి ప్రముఖుల శుభాకాంక్షలు



వినుకొండ మేజర్‌న్యూస్:ప్రముఖ సీనియర్ న్యాయ వాది గంధం వెంకటేశ్వర్లుకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు పట్టణంలోని పలువురు ప్రము ఖులు ఆయన నివాస గృహంలో శుభాకాంక్షలు తెలిపేందుకు మిత్రులు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమం లో చిట్టి సత్యనారాయణ పి బాలకొండయ్య చైతన్య లతోపాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పిఆర్‌కెకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆదిరాల ఆదాం



వెల్దుర్తి మేజర్‌న్యూస్: నూతన సంవత్సరం పురస్కరించుకొని సోమవారం మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్పు పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి డప్పు జానపద కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆదిరాల ఆదాం తన సంఘ సభ్యులతో కలిసి శాలువాలతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## మద్దుల కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



వినుకొండ మేజర్‌న్యూస్: స్థానిక కొత్తపేట లోని రాష్ట్ర యాదవ సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మద్దుల వెంకట కోటయ్య యాదవ్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా భారీ కేక్‌ను కట్‌చేసి పంచిపెట్టారు. నియోజకవర్గంలోని యాదవ సోదరులు, అభిమానులు భారీగా తరలివచ్చి పుష్పగుచ్చాలు, పూలమాలలు, శాలువాలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా మద్దుల కోటయ్య మాట్లా డుతూ నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖశాంతుల తో, అష్టైశ్వర్యాలతో, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా మరో రెండు నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో యాదవ మరియు బీసీ సోదరులందరినీ కలుపుకొని వినుకొండ నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిచేందుకు సరైన మేనిఫెస్టోను రూపొందించి ప్రజలకు తెలియజేసి ఆ విధంగా అభివృద్ధి పథంలో నడిపించే నాయకుడికి ఓట్లు వేసి గెలిపించుకునేందుకు అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది మీసాల శ్రీనివాసరావు, పొట్టిపాటి శ్రీనివాసరావు, ఈపూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్, గోరంట్ల వెంకట సుధాకర్, గంగుల కోటి యాదవ్, గోరంట్ల చిన్న లింగయ్య, రాజాబాబు, షేక్ సద్దాం, అశ్వర్ధ నారాయణ, జెడ్డా లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## 2024లో ప్రజా ప్రభుత్వాన్ని చూడబోతున్నాము: పెంట్యాల బాలాజీ



చిలకలూరిపేట మేజర్‌న్యూస్: చిలకలూరిపేట నియోజక వర్గ జనసేన పార్టీ నాయకులు పెంటేల బాలాజి ఇంటి వద్ద కేక్ కటింగ్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు, అలానే 2024లో ప్రజా ప్రభుత్వం చూడబోతున్నామని తెలియచేసారు. నూతన సంవత్సర వేడుకలలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలనుండి వందలాది మందిగా పాల్గొన్న జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలకు మరియు మీడియా మిత్రులకు శుభాకాంక్షలు తెలియచేసారు, వారు బాలాజి కి అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రోగ్రామింగ్ మెంబెర్ ఎల్ బి నాయుడు. నాదెండ్ల మండల అధ్యక్షులు కొసన పిచ్చియ్య, చిలకలూరిపేట మండల ఉపాధ్యక్షులు తిమ్మిశెట్టి కోటేశ్వరరావు, ఎడ్లపాడు మండల ఉపాధ్యక్షులు మేకల రామారావు,మల్ల కోటి. కార్యదర్శి సుబ్బారావు. పాపన హనుమంతరవు విరమహిళ అమరేశ్వరి, పెద్దింటి అనిల్ చిలకలూరిపేట పట్టణ నాయకుడు అచ్చుకోల అరుణ్ కుమార్ ఎస్సార్ శ్రీను. సన్నీ. గోపి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పశువుల రక్షణ ప్రభుత్వం బాధ్యత

**సీజన్‌లో గోజాతి, గేదె జాతి పశువులకు గాలి కుంటు వ్యాధి సోకే అవకాశం అధికంగా ఉంటుంది. దీన్ని నివారించడానికి ప్రభుత్వం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ఉచిత పంపిణీ కార్యక్రమం ప్రారంభించింది. పల్నాడు జిల్లాలో ఈనెల 2వ తేదీ నుంచి 30వ తేదీ వరకు టీకాల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంది. ఈ అవకాశాన్ని పశువుల యజమానులు వినియోగించుకోవాలి**



నరసరావుపేట,మేజర్‌న్యూస్: వానకాలం సీజన్‌లో గోజాతి, గేదె జాతి పశువులకు గాలి కుంటు వ్యాధి సోకే అవకాశం ఉండటంతో ప్రభుత్వం ఆ వ్యాధి నివారణకు చర్యలు చేపడుతున్నటి. మూగ జీవాల్లో వ్యాధుల నివారణకు ప్రభుత్వం వ్యాధి నిరోధక టీకాల పంపిణీ జిల్లావ్యాప్తంగా మంగళవారం నుంచి ప్రారంభంకానుంది. ఈ కార్యక్రమం జనవరి నెల మొత్తం కొనసాగేలా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. అయితే టీకాలు వేసిన ప్రతి పశువుకు చెవుకు పోగులు వేసి ట్యాగ్ రూపంలో ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయనున్నారు.జిల్లా వ్యాప్తంగా జిల్లావ్యాప్తంగా 50 బృందాలను ఏర్పాటు చేసి 4.36 లక్షల పశువులకు ఈ టీకాలు వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లాలో ఉన్న 14 పశు వైద్యశాలలు, 64 ప్రాథమిక చికిత్స కేంద్రాలు, 37 గ్రామీణ పశు వైద్యశాలలతో పాటు అన్ని గ్రామాల్లో టీకాలు వేయనున్నారు. పశువుల్లో వచ్చే వ్యాధుల శాశ్వత నివారణకు టీకాల కార్యక్రమం ప్రారంభిస్తున్నారు.

బిటీకాలు ఎందుకు వేయించాలి.గాలికుంటు వ్యాధి సోకిన పశువుల్లో తీవ్ర జ్వరం, కాలిగిట్టల మధ్య పగుళ్లు, నోటిలో పుండ్లు పడడం, బాగా నీరసించిపోవడం, పాల దిగుబడి తగ్గిపోవడం, పని సామర్థ్యం తగ్గిపోవడం జరుగుతుంది. వ్యాధి సోకిన పశువుల్లో 5శాతం చనిపోతుండడంతో ఆర్థికంగా రైతులు నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం 2సార్లు ఉచితంగా టీకాలు అందిస్తున్నది. టీకాలను ప్రభుత్వం ఉచితంగా అందిండడంపై పశువుల యజమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సద్వినియోగం చేసుకోవాలి.పశువుల్లో వస్తున్న వ్యాధుల నివారణకు ఏర్పాటు చేస్తున్న గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని పశువుల యజమానులు సద్వినియోగం చేసుకోవాలి. ఈ కార్యక్రమాన్ని నేటి నుంచి జనవరి నెల చివరి వరకు కొనుసాగుతున్నది. మండలంలోని అన్ని పశు వైద్యశాలల్లో టీకాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నాము. టీకాలను ఉచితంగా ప్రభుత్వం అందిస్తుంది. పశు వైద్య సిబ్బంది స్వయంగా ప్రతి గ్రామానికి వచ్చి అందించే విధంగా ఏర్పాట్లు చేశాం.

%--% పల్నాడు జిల్లా , జిల్లా పశు సంవర్ధక శాఖ డి ఏ హెచ్ ఓ. కె .కాంతారావు.

**దేశవ్యాప్తంగా ...**

దేశంలో 24 కోట్ల పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వడం జరిగింది. కేంద్ర పశుసంవర్ధక శాఖ, రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల పశుసంవర్ధక శాఖలు పశువుల యజమానులు అందించిన సహకారంతో కార్యక్రమం దేశ వ్యాప్తంగా విజయవంతం అయ్యింది. గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని అమలు చేయడానికి అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రాయోజిత పథకం కింద సమకూరుస్తోంది. గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను కేంద్ర ప్రభుత్వం సేకరించి రాష్ట్రాలకు సరఫరా చేస్తోంది. గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ప్రయోజనాలను పశువుల యజమానులకు వివరించి, పశువులకు టీకా వేయించే అంశంపై అవగాహన కల్పించడానికి మంత్రిత్వ శాఖ అనేక కార్యక్రమాలు నిర్వహించింది. పశువులకు అవసరమైన టీకాలు పశు ఆరోగ్య కార్యకర్తలు/ పశు వైద్య డాక్టర్ల వద్ద అందుబాటులో ఉంచింది. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ సహకారంతో టీకాలు వేయడానికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలను పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్వహించింది. కార్యక్రమం రెండో దశలో 25.8 కోట్ల పశువులకు ( రాష్ట్రాల నుంచి అందిన సమాచారం మేరకు) గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. ఇంతవరకు 24 కోట్ల పశువులకు టీకాలు జరిగింది. సమిష్టి కృషితో లక్ష్యంలో 95% లక్ష్యాన్ని చేరుకొని పశువులకు రోగ నిరోధక శక్తిని ఎక్కువ చేయడానికి చేపట్టిన కార్యక్రమం విజయవంతం అయ్యింది. కేంద్ర పశు సంవర్ధక శాఖ, రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల పశు సంవర్ధక శాఖలు పశువుల యజమానులు అందించిన సహకారంతో కార్యక్రమం లక్ష్యాల మేరకు విజయవంతం అయ్యింది. కేంద్ర ప్రాయోజిత పథకంగా కార్యక్రమాన్ని అమలు చేయడానికి అవసరమైన 100శాతం నిధులు విడుదల చేస్తున్న కేంద్ర ప్రభుత్వం టీకా ఛార్జీలు, ఉపకరణాలు, అవగాహన కల్పించడం, కోల్డ్ చైన్ సౌకర్యాలు సమకూర్చుకోవడానికి రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలకు సహకారం అందిస్తోంది. గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ప్రయోజనాలను పశువుల యజమానులకు వివరించి, పశువులకు టీకా వేయించే అంశంపై అవగాహన కల్పించడానికి మంత్రిత్వ శాఖ అనేక కార్యక్రమాలు నిర్వహించింది.

నిరంతర ప్రయత్నాలతో దేశంలో గాలికుంటు వ్యాధి నియంత్రణ, నిర్మూలన కోసం జరుగుతున్న కార్యక్రమాలు లక్ష్యాల మేరకు అమలు జరుగుతాయని భావిస్తున్నారు.దీనివల్ల పశువుల పెంపకందారుల / సంరక్షకుల ఆదాయం పెరుగుతుంది. పశువుల ఉత్పత్తుల రంగంలో వాణిజ్యాన్ని పెంచడంలో సహాయపడుతుంది. గాలికుంటు వ్యాధి అనేది పశువులకు ముఖ్యంగా భారత దేశంలో పశువులు మరియు గేదెలకు సంక్రమిస్తున్న వ్యాధుల్లో ఒక ప్రధాన వ్యాధి. దీనివల్ల పాల దిగుబడి తగ్గి పశువుల యజమానులకు భారీ ఆర్థిక కలుగుతుంది. . సమస్యను పరిష్కరించడానికి పశు సంవర్ధక , పాడి పరిశ్రమ విభాగం 2019లో నేషనల్ యానిమల్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రామ్ ని ప్రారంభించింది, ఇది ఇప్పుడు లైవ్‌స్టాక్ హెల్త్ గా అమలు జరుగుతున్నది. టీకాలు వేయడం ద్వారా 2030 నాటికి గాలికుంటు వ్యాధి ని నియంత్రించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీని ఫలితంగా దేశీయ ఉత్పత్తి పెరుగుతుంది. పశువుల ఉత్పత్తుల ఎగుమతులు పెరుగుతాయి. ప్రస్తుతం ఈ కార్యక్రమం కింద అన్ని పశువులు, గేదెలకు టీకాలు వేస్తారు.

## ఆర్టీసీ డి.ఎమ్.కు ఎంప్లాయిస్ యూనియన్ శుభాకాంక్షలు



చిలకలూరిపేట,మేజర్‌న్యూస్: నూతన సంవత్సరం సందర్భంగా ఏపీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు సోమవారం డిపో మేనేజర్ ఎస్. రాంబాబును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి పూల మాలతో ఆయనను సత్కరించారు. శ్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రదాన కార్యదర్శి అద్దంకి వర ప్రసాద్ మాట్లాడుతూ డిపోను ప్రథమ స్థానంలో నిలిపేందుకు ఎంప్లాయిస్ యూనియన్ శక్తి వంచన లేకుండా సహకారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయ కులు బి.కొటేశ్వరావుతో పాటు పలువురు యూనియన్ నాయకులు వున్నారు.

## తాపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



చిలకలూరిపేట,మేజర్‌న్యూస్: పట్టణంలోని కళామందిర్ సెంటర్ గాంధీ పార్క్ మెయిన్ గేట్ ఎదురు తాపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా యూనియన్ నాయకులు పల్లపు వీరయ్యను గజమాలతో సత్కరించారు. అనంతరం 50 కిలోల భారీ కేక్ కట్ చేసి. ఒకరికొకరు పంచుకున్నారు.. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ ఈ యాడాది పుష్కలంగా పనులు లభిస్తాయని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సృజన్ దేవ్, బాల రాజేష్ కొటేశ్వరావు, యూనియన్ నాయకులు, తాపీ పనివారలతో పాటు వీరయ్య అభిమానులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏకాపాత్రాభినయ పోటీలు



చిలకలూరిపేట,మేజర్‌న్యూస్: నూతన సంవత్సర సందర్భాన్ని పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని కేబీ రోడ్డులో ఉన్న జంపని భాస్కరా వుసినీ కల్యాణ మంటపంలో ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి ఏకాపాత్రాభినయ పోటీలు జరిగాయి. ఈ పోటీలను రెడ్ క్రాస్ అధ్యక్షురాలైన స్థానిక తహశీల్దార్ జి.సుజాత ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ కళాకారులను ప్రోత్సహించటం సామాజిక బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కార్యదర్శి జంపని భాస్కరావును అభినందించారు. ఆయన రెడ్ క్రాస్ ద్వారా చేస్తున్న సేవలను కొనియాడారు. జంపని భాస్కరావు మాట్లాడుతూ నూతన సంవత్సరాన్ని ఆనందోత్సహాలతో జరుపుకోవాలని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. పోటీల అనంతరం విజేతలకు భారీగా నగదు బహుమతులు, ప్రోత్సహక బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు. ఇందులో భాగంగా పలువురు రెడ్ క్రాస్ సీనియర్లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యాఖ్యాతగా ఏవి శివయ్య వ్యవహరించగా పలువురు రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ నూతన సంవత్సర వేడుకలు



చిలకలూరిపేట,మేజర్‌న్యూస్: నూతన సంవత్సర సందర్భంగా ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ కు శుభాకాంక్షలు తెలిపేందుకు జనం పోటెత్తారు. తన గృహం వద్ద ఏర్పాటు చేసిన వేడుకలకు ఉదయం నుండే అభిమానులు పొగయ్యారు. తమ నాయకునికి శుభాకాంక్షలు తెలిపేందుకు బారులు తీరారు. రాజశేఖర్ నాయకత్వం వర్థిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ. జగన్ పాలనలో పేదలు బలహీన వర్గాలు వారు చాలా సంతోషంగా ఉన్నారన్నారు. ప్రతి గృహానికి నేరుగా సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. బూటకపు మాటలు చెప్పి మళ్లీ ప్రజలను మోసం చేయటానికి చంద్ర బాబు నాయుడు నక్క జిత్తులు పన్నుతున్నారన్నారు. ఆ మాటలు ప్రజాలేవరు నమ్మరని, మళ్లీ జగనే ముఖ్య మంత్రి అని మర్రి జోస్యం తెలిపారు. 150 సీట్లకు పైగా వైసిపి కైవసం చేసుకుంటుందన్నారు. టిడిపిని ఓడించేందుకు అందరూ సిద్ధం కావాలని మర్రి పిలుపునిచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన అల్పాహారం విందులో జనం పాల్గొన్నారు.




# కరెంట్ అఫైర్స్



## పార్లమెంట్‌లో పొగ దాడి

**ప్రజాస్వామ్యానికి దేవాలయంలాగా భావించే పార్లమెంట్‌లోకి ఆగంతకుల చొరబాటు యావత్ దేశాన్ని ఉలిక్కిపడేలా చేసింది. 2001 పార్లమెంటుపై దాడి ఘటన 22వ వార్షికోత్సవం రోజైన డిసెంబర్ 13న ఇద్దరు ఆగంతకులు లోక్‌సభలో గలభా సృష్టించడం సంచలనమైంది. గ్యాలరీ నుంచి లోక్‌సభలోకి దూకిన ఆగంతకులు ఒక రకమైన గ్యాస్ వదులుతూ అలజడి రేపడంతో ఎంపీలు భయాందోళనలకు గురయ్యారు. అంతలోనే తేరుకుని ఆ ఇద్దర్నీ పట్టుకున్నారు. పార్లమెంటు వెలుపల ఆందోళనకు దిగిన మరో ఇద్దరు నిరసనకారులను కూడా పోలీసులు అరెస్టు చేశారు.**

పార్లమెంట్‌లో జరిగిన పొగ (స్మోక్) దాడి ఘటన యావత్ దేశాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. నిందితులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతను దాటి టియర్ గ్యాస్ క్యాన్లను తీసుకు రావడంతో భద్రతపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఐదు అంచెల భద్రత ఉండే కొత్త పార్లమెంట్ భవనంలోకి రావడం భారీ భద్రతా వైఫల్యమేనని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ దాడిలో నలుగురు పాల్గొన్నట్టు తొలుత వెల్లడించారు. కానీ, ఇందులో మొత్తం ఆరుగురు పాల్గొన్నట్టు తరువాత పోలీస్ వర్గాలు పేర్కొన్నాయి.

లోక్‌సభ విజిటర్స్ గ్యాలరీలో కూర్చున్న అగంతకులు సాగర్ శర్మ, మనో రంజన్‌లు ఛాంబర్‌లోకి దూకి కలర్ స్మోక్ స్ప్రే చేశారు. ఇదే సమయంలో పార్లమెంట్ బయట ఉన్న అమోల్ షిండే, నీలం దేవి కౌల్‌లు ఎరుపు, పసుపు రంగు క్యానన్లు స్ప్రే చేసి, రాజ్యాంగాన్ని రక్షించాలి, భారత్ మాతాకీ జై అంటూ పెద్దగా నినాదాలు చేస్తూ పరుగెత్తారు. వీరితో పాటు గురుగ్రామ్‌కు చెందిన లలిత్ ఝా, విక్కీ శర్మలు కూడా పాల్గొన్నట్టు పోలీసులు చెప్పారు. లలిత్ ఝా ఇంటిలోనే వీరంతా బస చేసినట్టు పోలీసులు గుర్తించారు. వీరు పక్కా ప్లాన్‌తోనే పార్లమెంట్‌లో అలజడి సృష్టించారని పోలీసులు తెలిపారు. మైసూర్ ఎంపీ ప్రతాప్ సిన్హా పాస్‌లతోనే వీరు పార్లమెంట్‌లోకి వచ్చారు.


2001 పార్లమెంటుపై ఉగ్రదాడిలో అమరులైన వారి కోసం సంస్మరణ సభను పార్లమెంట్ ప్రాంగణంలో ఏర్పాటు చేయగా ఉప-రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్ర మోదీ, స్పీకర్, కేంద్రమంత్రులు సహా ప్రతిపక్ష నేతలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమం ముగిసిన కొద్ది సేపటికే ఆగంతకులు విజిటర్స్ గ్యాలరీ నుంచి చాంబర్‌లోకి దూకారు. జీరో అవర్ జరుగుతుండగా.. ఉత్తర మాల్దా బీజేపీ ఎంపీ ఖాగేన్ ముర్ము మాట్లాడుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

విజిటర్ గ్యాలరీ నుంచి లోక్‌సభలోకి దూకిన దుండగులు స్పీకర్ కూర్చున్న వెల్ వైపుగా దూసుకెళ్లారు. ఈ ఘటనతో ఆందోళనకు గురైన కొంతమంది ఎంపీలు బయటకు వెళ్లేందుకు పరుగులు తీశారు. మరికొందరు ఎంపీలు దుండగులను చుట్టుముట్టే ప్రయత్నం చేశారు. వారిని అడ్డుకోవడంలో వైసీపీ ఎంపీ గోరంట్ల మాధవ్, కాంగ్రెస్ ఎంపీ గుర్జీత్ సింగ్ ఆజ్లా తెలివిగా వ్యవహరించారు. ధైర్యసాహసాలు ప్రదర్శించి దుండగులను పట్టుకుని భద్రతా సిబ్బందికి అప్పగించారు. దుండగుణ్ని అదుపులోకి తీసుకున్న గోరంట్ల మాధవ్ చేతులు వెనక్కు విరిచి పట్టుకుని భద్రతా సిబ్బందికి అప్పగించారు. .రాజకీయాల్లోకి రాకముందు గోరంట్ల మాధవ్ పోలీస్‌గా పనిచేశారు. గతంలో పోలీస్‌గా పనిచేసిన అనుభవమే బుధవారం నాటి ఘటనలో ఉపయోగపడిందని గోరంట్ల మాధవ్ అన్నారు.

పార్లమెంటులో జరిగిన భద్రత ఉల్లంఘన తీవ్రమైన అంశమని ప్రధాని మోదీ అన్నారు. ఈ ఘటనను అందరూ ఖండించాలని.. ప్రతిపక్షాలు రాజకీయం చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఘటనపై సమగ్ర విచారణ జరుపుతున్నట్లు మోదీ తెలిపారు. అంతకుముందు, లోక్‌సభలో భద్రతా లోపంపై సీరియస్‌గా వ్యవహరించాలని మోదీ ఆదేశించారు. ఈ అంశంపై సమష్టిగా ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు.

ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ స్పెషల్ సెల్ ఈ ఘటనపై దర్యాప్తు జరుపుతోంది. భద్రతా ఉల్లంఘనల ఘటనకు తెరవెనుక సూత్రధారిగా భావిస్తున్న లలిత్ ఝా పోలీసు విచారణలో కీలక వివరాలు వెల్లడించినట్లు తెలుస్తోంది. పార్లమెంటులో భద్రతా ఉల్లంఘన కారణంగా లోక్‌సభలోకి దుండగులు చొచ్చుకురాగలిగారని భావించిన లోక్‌సభ సెక్రటేరియట్ భద్రతా లోపాలపై సీరియస్ అయ్యింది. ఈ నేపథ్యంలో ఎనిమిది మంది భద్రతా సిబ్బందిని సస్పెండ్ చేసింది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభలో జరిగిన గందర గోళంపై ఆందోళన వ్యక్తం చేశారు. సభ భద్రత లోక్‌సభ సెక్రటేరియట్‌దే బాధ్యత అని అన్నారు. పార్లమెంటు భద్రతపై సమీక్ష జరపాలని కోరుతూ హెూం మంత్రిత్వ శాఖకు లేఖ రాస్తానని లోక్‌సభ స్పీకర్ తెలిపారు.

## కాప్ 28 సదస్సు డిక్లరేషన్




**దుబాయ్ వేదికగా జరుగుతున్న కాప్28 సదస్సులో 200 దేశాలు చారిత్రక ఒప్పందంపై సంతకం చేశాయి. వాతావరణ మార్పులకు ప్రధాన కారణం శిలాజ ఇంధనాలేనని, వీటి వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తించాయి**

శిలాజ ఇంధనాలకు దూరంగా ఉండాలని ప్రపంచ దేశాలు నిర్ణయించాయి. వాతావరణ మార్పులకు ప్రధాన కారణం శిలాజ ఇంధనాలేనని, వీటి వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉన్నదన్న నిర్ణయానికి వచ్చాయి. దుబాయ్ వేదికగా జరుగుతున్న కాప్28 సదస్సులో 200 దేశాలు చారిత్రక ఒప్పందంపై సంతకం చేశాయి. గత కొన్ని రోజులుగా సంపన్న, వర్ధమాన దేశాల మధ్య కొనసాగుతున్న విభేదాలు ఎట్టకేలకు ఈ ఒప్పందంతో చల్లారాయి.

శతాబ్దాల తరబడి శిలాజ ఇంధనాలతో లాభాలు పొందిన సంపన్న దేశాలు ఇప్పుడు వాటిని తిరస్కరించటం న్యాయం కాదని వర్ధమాన దేశాలు వాదిస్తున్నాయి. అయితే, ఇది మనుగడ కోసం జరిగే యుద్ధమని అమెరికా వ్యాఖ్యానిస్తున్నది. ఈ నేపథ్యంలో ఒప్పందం కొలిక్కి రావటం కష్టమేనని పలువురు అభిప్రాయపడ్డారు. తాజాగా, శిలాజ ఇంధనాల వాడకాన్ని 2050 నాటికి సున్నాకు తగ్గించాలన్న ప్రతిపాదనలతో ఒప్పందంపై దేశాలన్నీ సంతకం చేశాయి.

వాతావరణ మార్పుపై సభ్య దేశాల మహాసభ (కాప్, కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్) ఈ ఏడాది నవంబర్ 30 నుంచి డిసెంబర్ 12 దాకా దుబాయ్‌లో జరిగింది. ఈ సమావేశాలకు భారత ప్రధాని నరేంద్ర మోదీతో పాటు, యూకే ప్రధాని రిషి సునక్, ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు అజయ్ బంగా, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో పాటు పలు దేశాలకు చెందిన అతిరథ మహారథులు హాజరయ్యారు.

## తగ్గేదే లేదు..!



**అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ యుద్ధం ప్రారంభించింది. ప్రతిగా హమాస్‌ను తుదముట్టిం చటమే లక్ష్యంగా గాజాలో ఇజ్రాయెల్ సైన్యం భీకర దాడులు చేస్తోంది. ప్రపంచ దేశాలు ఎంతగా విజ్ఞప్తి చేసినా వెనక్కు తగ్గటం లేదు.**

హమాస్‌తో జరుగుతున్న యుద్ధంలో కాల్పుల విరమణ పాటించాలన్న అంతర్జాతీయ సమాజం కోరికను ఇజ్రాయెల్ తోసిపుచ్చింది. యుద్ధాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేసింది. 'మేం చివరి వరకు యుద్ధాన్ని కొనసాగిస్తాం. అందులో మరో ప్రశ్న లేదు. మమ్మల్ని ఏదీ ఆపలేదు' అని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తెలిపారు. షిజైయహ్ మిగతా ప్రాంతాల్లో కొన్ని రోజులుగా భారీగా యుద్ధం కొనసాగుతున్నది. వేలాది మంది గాజా తూర్పు ప్రాంతంలోనే ఉండిపోయారు. తాము ఇండ్లకు తిరిగి వెళ్లలేమేమోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇజ్రాయెల్-హమాస్ మధ్య యుద్ధం గత కొన్ని రోజులుగా కొనసాగుతోంది. హమాస్‌ను తుదముట్టిం చటమే లక్ష్యంగా గాజాలో ఇజ్రాయెల్ సైన్యం భీకర దాడులు చేస్తోంది. ఈ దాడుల్లో వేల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. జబాలియాలోని ఓల్డ్ గాజా స్ట్రీట్‌లో ఇజ్రాయెల్ ప్రయోగించిన వైమానిక దాడుల్లో సుమారు 14 మంది ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఈ ఘటనలో చాలా మంది శిథిలాల కింది చిక్కుకున్నట్లు తెలిపింది.

అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ యుద్ధం ప్రారంభించిన విషయం తెలిసిందే. అప్పుడు సుమారు 240 మందిని బందీలుగా చేసుకుంది. ఇజ్రాయెల్‌లో హమాస్ జరిపిన దాడుల్లో ఇప్పటి వరకూ 1200 మందికిపైగా ప్రజలు మరణించారు. అయితే ఇజ్రాయెల్ చేస్తున్న ప్రతిదాడుల్లో హమాస్ వైపు ఇప్పటివరకు 18,700 మందికిపైగా మరణించినట్లు హమాస్ ఆరోగ్య శాఖ వెల్లడించింది.

## ఘన విజయం



**ఇంగ్లండ్‌తో జరిగిన ఏకైక టెస్టులో టీమిండియా మహిళల క్రికెట్ జట్టు 347 పరుగుల భారీ తేడాతో గెలుపొంది టెస్టు ఫార్మాట్‌లో అతి పెద్ద విజయాన్ని ఖాతాలో వేసుకుని చరిత్ర సృష్టించింది.**

ఇంగ్లండ్‌తో జరిగిన ఏకైక టెస్టులో టీమిండియా మహిళల క్రికెట్ జట్టు ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన భారత జట్టు 347 పరుగుల భారీ తేడాతో గెలుపొంది టెస్టు ఫార్మాట్‌లో అతి పెద్ద విజయాన్ని ఖాతాలో వేసుకుని చరిత్ర సృష్టించింది. టెస్టు క్రికెట్‌లో బ్యాటర్ల విజృంభణకు బౌలర్ల సహకారం తోడవడంతో టీమ్‌ఇండియా ఇంగ్లండ్‌ను చిత్తు చేసింది. మూడు రోజుల్లోనే ముగిసిన ఏకైక టెస్టులో హర్మన్‌ప్రీత్ బృందం 347 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను మట్టి కరిపించింది. ఆట మూడవ రోజు ఓవర్‌నైట్ స్కోరు 186/6 వద్దే రెండో ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసిన భారత అమ్మాయిలు.. ఇంగ్లండ్ ముందు 479 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించారు. ఇంగ్లండ్ 131 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ హీతర్ నైట్ (21) టాప్ స్కోరర్. భారత బౌలర్లలో దీప్తి శర్మ 4, పూజ వస్త్రాకర్ మూడు వికెట్లు పడగొట్టారు. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 97 పరుగులు చేయడంతో పాటు 9 వికెట్లు పడగొట్టిన దీప్తి శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

మహిళల టెస్టు క్రికెట్ చరిత్రలో పరుగుల పరంగా ఇదే (347 రన్స్ తేడాతో) అతిపెద్ద విజయం 1998లో పాకిస్థాన్‌పై 309 పరుగులతో గెలిచిన శ్రీలంక రెండో స్థానంలో ఉంది.


సంక్షిప్త స్కోర్లు

భారత్ తొలి ఇన్నింగ్స్: 428,
ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్: 136,
భారత్ రెండో ఇన్నింగ్స్: 186/6 డిక్లేర్డ్,
ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్: 131

## సిరీస్‌ను సమం చేసిన టీమ్‌ఇండియా

**దక్షిణాఫ్రికా పర్యటనలో భాగంగా జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను 1-1తో టీమ్ ఇండియా సమం చేసింది.**

మొదటిమ్యాచ్ వర్షం కారణంగా రద్దు కాగా రెండవ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా గెలిచింది. నిర్ణయాత్మక 3వ మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (56 బంతుల్లో 100, 7 ఫోర్లు, 8 సిక్సర్లు) నాలుగో సెంచరీ నమోదు చేసుకోగా.. యశస్వి జైస్వాల్ (41 బంతుల్లో 60, 6 ఫోర్లు, 3 సిక్సర్లు) అర్ధశతకంతో రాణించాడు. లక్ష్యఛేదనలో దక్షిణాఫ్రికా 13.5ఓవర్లలో 95 పరుగులకు ఆలౌటైంది. సూర్యకుమార్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'తో పాటు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కి ంది. అంతర్జాతీయ టీ20ల్లో సూర్యకుమార్‌కు ఇది నాలుగో సెంచరీ. టీ20ల్లో నాలుగు సెంచరీలు చేసిన మ్యాక్స్‌వెల్, రోహిత్ శర్మ సరసన సూర్య చేరాడు.



- డా॥ వి. సతీష్

## పెరిగిన పెన్షన్లు పంపిణీ




నరసరావుపేట మేజర్ న్యూస్: పెరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ శివ శంకర్ పాల్గొన్నారు. పల్నాడు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు బాలు నాయక్ మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో 282568 మందికి పెన్షన్లు పంపిణీ చేయటం జరుగుతుంది అని, దీనిలో వృద్ధులు 150118 మంది, చేనేత కార్మికులు - 2255 మంది, వికలాంగులు 35635 మంది, వితంతువులు - 67677 మంది, కల్లు గీత కార్మికులు - 334 మంది, అభయ హస్తం - 3757 మంది, ట్రాన్స్ జెండర్ - 55 మంది, మత్స్య కారులు - 714 మంది, ఒంటరి మహిళలు - 12054 మంది, చర్మకారులు - 4661 మంది, డప్పు కళాకారులు - 3136 మంది, కళాకారుల పెన్షన్లు - 123 మంది, సైనిక్ వెల్ఫేర్ -10 మంది,డయాలసిస్ పేషెంట్లు - 300 మంది, దీర్ఘకాలిక రోగులు - 1681 మంది మరియు ఇతరములు ఉన్నారు అని తెలియజేశారు.

# ఆ.. రెండు పార్టీల కలయిక అరాచకానికే

**తెదేపా, జనసేన లు కలిసాకే దారుణాలు - బీసీ మహిళ కార్యాలయం పై దాడి.. దాష్టీకం**

**" ఎర్ర "బుక్కులో పేర్లు రాసుకొని ఎవరిని బెదిరిస్తావ్ లోకేష్**

**ఫ్రస్టేషన్‌లో చంద్రబాబు... పవన్ అరాచకశక్తి - 3 నుంచి రూ. 3 వేల పింఛన్ పంపిణీ**

**నూతన సంవత్సరం రోజున బాబు, పవన్‌లపై విరుచుకుపడిన మంత్రి అంబటి**

సత్తెనపల్లి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం, జనసేన పార్టీల కలయిక ప్రజా ప్రయోజనాల కోసం కాదని, అరాచకం సృష్టించేందుకేనని...మంత్రి రజినీ కార్యాలయం పై దాడి దాస్టీకంమని, దమ్ముంటే బీసీ మహిళపై పోటీ చేసి ఓడించాలని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రజానీకం ఈ ఏడాది సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 3 వ తేదీ నుంచి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రూ.3వేల వరకు సామాజిక పింఛన్ను పెంచి పంపిణీ చేస్తున్నామ న్నారు. జగన్ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటే చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చి మోసం చేశాడని దుయ్యబట్టారు. గుంటూరులో మంత్రి రజినీ కార్యాలయం పై రాళ్లదాడి చేసి ధ్వంసం చేయటం తెదేపా దాష్టీకమని, చట్టం వదిలిపెట్టదని హెచ్చరించారు. ఉక్కు పాదంతో అణిచివేస్తామన్నారు. తెలుగుదేశం



జనసేన పార్టీలు కలిసిన తర్వాతే అరాచకాలు పెరిగాయన్నారు. ఈ రెండు పార్టీల కలయిక ప్రజా ప్రయోజనాల కోసం కాదని రాష్ట్రాన్ని భయాందోళనకు గురిచేసేందుకే అని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు ఫ్రస్టేషన్లో ఉన్నాడని, పవన్ కళ్యాణ్ ఒక అరాచక శక్తిని నిప్పులు చెరిగారు.." ఎర్ర "బుక్కులో పేర్లు రాసుకొని అధికారంలోకి వస్తే అధికారులను తాట తీస్తానని లోకేష్ హెచ్చరిస్తున్నాడని, తెదేపా అధికారంలోకి రావడం కల్ల అని ఆయన వివరించారు. కుప్పం ప్రజలు అమాయకులు కాదని గత 14 ఏళ్లుగా ఏం చేశావో చెప్పాలని చంద్రబాబునాయుడును మంత్రి అంబటి ప్రశ్నించారు. కుప్పం నియోజకవర్గాన్ని ప్రపంచానికి అనుసంధానం చేస్తాడట, ఇంట్లో కూర్చొని ఉద్యోగాలు చేయిస్తాడట..?!!. అధికారంలో ఉన్నప్పుడు కనీసం మునిసిపాలిటీ, రెవిన్యూ డివిజన్‌గా కూడా చేసుకోలేని చంద్రబాబునాయుడుకి ఇప్పుడు ఎన్నికల సమయంలో కుప్పం ప్రజలు గుర్తుకు వచ్చారని విమర్శించారు.

మంత్రితోపాటు ఈ సమావేశంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ, అను బంధసంఘాల భాద్యులు, ముఖ్య నాయకులు ఉన్నారు.


# టిడిపి కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు

**-జీవికి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపేందుకు తరలివచ్చిన అభిమానులు**

**-ప్రజలతో కిక్కిరిసిన టిడిపి శిబిరం**

**-జీ.వికి ఆశీర్వచనం అందించిన వేద పండితులు**

వినుకొండ మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు నివాసం నందు సోమవారం నూతన సంవత్సర శోభాయమానంగా వెల్లివిరిసింది. జీవి ఆంజనేయులు న్యూ ఇయర్ కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం 9గంటల నుండి టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రజలు జీవి ఇంటి వద్ద ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు బారులు తీరారు. ఓం శాంతి ఆశ్రమంలో జరిగిన న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌కి జీవి ఆంజనేయులు హాజరయ్యారు. అనంతరం వేద పండితులు పురోహిత సంఘం పూజారులు తరలివచ్చి ఆయనకు ఆశీర్వచనం అందించారు. 9:30 గంటలకు జీవి ఆంజనేయులు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు అందుబాటులోకి రాగానే అభిమానులు ఒక్కసారిగా తరలివచ్చి పూలమాలలు, పుష్పగుచ్చాలు, పండ్లు, నోట్ పుస్తకాలు, పెన్నులు, డైరీలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం 3:30 గంటల వరకు ప్రజలతో కిక్కిరిసిపోయింది. వినుకొండ నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీలకు అతీతంగా ప్రజలు వేలాదిగా తరలివచ్చి జీవీ ఆంజనేయులుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. టీచర్స్ యూనియన్ల ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆర్టీసీ కార్మికులు, ఆర్ఎంపీ డాక్టర్లు, టైలర్స్ అసోసియేషన్, బేల్దారు యూనియన్, ఆటో యూనియన్, ఆటోమొబైల్స్ యూనియన్లతోపాటు పట్టణంలోని అన్ని వ్యాపార సంఘాలు దాల్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రైవేటు టీచర్ల సంఘం అన్ని రంగాల వ్యాపారులు కార్మికులు సామాన్య ప్రజలందరూ శుభాకాంక్షలు తెలిపేందుకు




పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేలాదిమంది అభిమానులతో టిడిపి శిబిరం జన సందోహంగా మారింది. పార్టీలకు అతీతంగా నియోజక వర్గంలోని ఐదు మండలాల నుంచి జీవీ ఆంజనేయులు అభిమానులు టిడిపి శిబిరం వద్దకు వచ్చి ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వినుకొండ నియోజకవర్గ జనసేన నాయకులు కొంజేటి శ్రీనివాసరావు రాయల్ ఆధ్వర్యంలో జనసేన కార్యకర్తలు కలిసి జీవి ఆంజనేయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రజలందరూ ఆయురారోగ్యాలతో పాడి పంటలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరారు. జన్మభూమి రణం తీర్చుకునేందుకు నేను నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ అండగా నిలుస్తానని తెలిపారు. కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు, నియోజకవర్గ ప్రజలకు తాను అండగా నిలుస్తానన్నారు. ప్రజలకు ఎటువంటి కష్టం వచ్చినా సమస్య ఎటువంటిదైనా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. తరలివచ్చిన అభిమానులకు ప్రజలకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమములో పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ అయూబ్ ఖాన్ టిడిపి నాయకులు షమీం ఖాన్, సౌదగర్ జానీబాషా, జరపల గోవిందు నాయక్, పత్తి పూర్ణచంద్రరావు, పి.వింసురేష్ బాబు,మాదినేని ఆంజనేయులు, మీసాల మురళీకృష్ణ యాదవ్, లగడపాటి వెంకటరావు, రాపర్ల జగ్గారావు, వంకాయలపాటి పేరయ్య, కర్నాటి వెంకటేశ్వరరెడ్డి, ముతినేని ఏడుకొండలు, బచ్చు అంజిరెడ్డి బాచ్చు అంజి రెడ్డీ,గదిపుడి విశ్వనాథం,గోరంట్ల హనుమంతరావు,గద్దె మస్తాన్ రావు, పెమ్మసాని నాగేశ్వరరావు,దాసరి కోటేశ్వరరావు, పయార్ధ భూషణం తిరుమల శెట్టి బాలయ్య,పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సంవత్సర క్యాలెండర్ ఎగ్జిబిషన్

నరసరావుపేట మేజర్ న్యూస్: జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో సంవత్సర తెలుగు/ ఆంగ్ల క్యాలెండర్ ఎగ్జిబిషన్ ను జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ను సోమవారం ప్రారంభించారు. క్యాలెండర్ చరిత్రతో 12 నెలల తెలుగు/ఆంగ్ల క్యాలెండర్ ను ఉపయోగించి రూపొందించిన క్యాలెండర్ వివరాలతో ఎగ్జిబిషన్ లో ప్రదర్శించారు.తెలుగు పదాలైన క్యాలెండర్ లో చైత్రమాసం మొదలుకొని పాల్గణం వరకు అన్ని నెలలను కలుపుకొని, ఆంగ్ల మాసాలను కలుపుతూ వివరాలతో రూపొందించిన క్యాలెండర్ అద్భుతంగా రూపొందించారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆంగ్ల క్యాలెండర్ జూలియన్, హిందూ క్యాలెండర్, హిజ్రీ/ఇస్లామి క్ క్యాలెండర్, బౌద్ధ క్యాలెండర్, జపనీస్ క్యాలెండర్, చైనీస్ క్యాలెండర్, హిబ్రూ క్యాలెండర్ రూపొందించిన చిత్రాలను ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు. కొత్త సంవత్సరం సందర్భంగా కలెక్టరేట్ కు వచ్చిన పలువురు జిల్లా ఆఫీసర్లు, సందర్శకులు జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన క్యాలెండర్ ఎగ్జిబిషన్ ఆసక్తిగా



తిలకించారు.జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నూతన ఆంగ్ల క్యాలెండర్ ను ఏర్పాటు చేయడంతో పలువురు తమ తమ జీవితాల్లో ఏ నెల వస్తుందో చూసుకున్నారు.జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి, జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి, కలెక్టరేట్ ఏవో అనిల్ కుమార్ లు ఎగ్జిబిషన్ సందర్శించిన వారిలో ఉన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



మాచర్ల, మేజర్‌న్యూస్: మాచర్ల మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు నేరేటి వీరస్వామి యాదవ్, జనసేన పార్టీ మాచర్ల మండల అధ్యక్షుడు గుండెబోయిన సాంబశివరావు ఆధ్వర్యంలో ముద్రించిన 2024 నూతన సంవత్సరం క్యాలెండర్ను మాచర్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి సోమవారం పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి నూతన కాంతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే నేరేటి వీరస్వామి యాదవ్, గుండెబోయిన సాంబశివరావు ఆధ్వర్యంలో 2024 క్యాలెండర్ ను ముద్రించడం సంతోషకరమని అన్నారు. విజయపూర్ సౌత్ టౌన్ అధ్యక్షుడు బొల్లా చౌదరి తదితర పార్టీ నాయకులు ఉన్నారు.